

## ఫిల్మోత్సవ్'80- వైరస్యం

"ఫిల్మోత్సవ్‌కు మీరు బెంగళూరుకు రాలేదా? రాకపోవడమే మంచిదయింది లెండి. ఒకటి రెండు చిత్రాలు తప్ప మిగతావేవీ అంత ఆసక్తికరంగా లేవు" అన్నారొక నిర్మాత. "కొన్ని చిత్రాలు మరీ బోర్ కొట్టాయి. రెండు మూడు థియేటర్లలో టిక్కెట్ సొమ్మును ప్రేక్షకులకు వాపస్ చేసేశారట కూడా. ఈ సెన్సార్ కాని చిత్రాల్లో శృంగారం పాలు ఎక్కువగా ఉంటుందని బ్లాక్‌లో సైతం టిక్కెట్లు కొన్న ప్రేక్షకులకు - అది కాస్త లేకపోయేసరికి చాలా నిరాశ కలిగింది" అని అన్నాడొక దర్శకుడు. "రోమన్ పొలాన్స్కీ చిత్రాలు పలువురిని ఆకర్షించాయి. మాకు ఉపయోగపడే చిత్రాలేవీ లేవు" అని ఒక సినీ కథకుని అభిప్రాయం. ఈ చిత్రాలలో కొన్నిటిని ప్రదర్శించిన "సంతోష్ థియేటర్" అద్దాల మందిరం లాంటిది. తారలు, దర్శక నిర్మాతలు ఎక్కువగా ఆ థియేటర్‌కే వచ్చేవారట. తారాభిమానులు ఎక్కడ గొడవ చేసి అద్దాలు పగలగొడతారేమోనన్న భయంతో "మీ అభిమానులవంక చూస్తూ చేతులూపకండి" అనే స్లయిడ్‌ను ఆ థియేటర్‌లో ప్రతి ఆటకూ చూపించేవారట.

## 1980లో చిత్రాల సంఖ్య

ఏ నమ్మకంతో పత్రికా ప్రకటనలు ఇస్తున్నారో గానీ— చిత్ర నిర్మాణంలో ఏమాత్రం అనుభవం లేకుండా రంగప్రవేశం చేసిన కొత్త నిర్మాతలు కొందరు తాము నిర్మించదలచిన చిత్రం ప్రారంభోత్సవం తేదీతోపాటు అది విడుదలయ్యే తేదీయే కాకుండా తదుపరి చిత్రం గురించి కూడా వివరాలు అందజేసేస్తున్నారు. ఇదిలా ఉండగా— మరో వంక అనుభవజ్ఞులైన కొందరు పాత నిర్మాతలు మాత్రం "వెంటనే కొత్త చిత్రానికి పూనుకోడం లేదండి. కాస్త గేప్ ఇవ్వదలచాం" అనడం తరచు వినిపిస్తోంది. ఈ తాత్కాలిక నిర్ణయానికి కారణాలు ఏమైనా— చిత్రాల నిర్మాణ సంఖ్య కాస్త తగ్గడం చిత్ర పరిశ్రమకు అన్నివిధాలా శ్రేయస్కరమని పరిశ్రమలోని పలువురు ప్రముఖుల అభిప్రాయం.

## దర్శక రచయితకు తాఫ పంజాయిషీ

తమిళ దర్శక రచయిత కె. ఎస్. గోపాలకృష్ణన్ యిటీవల తమిళ పత్రికాకర్తల గోష్ఠిలో "పాలాభిషేకం" చిత్రంలో శ్రీప్రియచేత నటింపజేయడానికి ఎంత ఫిలిమ్ వేస్ట్ చేయవలసివచ్చిందో! ఇప్పుడా నటి తమిళ దర్శకులు తగరని ఒక తెలుగు డైరెక్టర్‌ను తన సొంత చిత్రానికి ఎన్నుకుంటుందా? ఇది తమిళ దర్శకులను కించపరచినట్లు కాదా?" అన్న ఆరోపణకు శ్రీప్రియ సమాధానమిస్తూ, "దాసరి నారాయణరావుగారు అత్యద్భుతంగా డైరెక్టు చేసిన 'శివరంజని' తెలుగు చిత్రం కర్నాటకంలోనూ, మన తమిళనాడులోనూ విశేషంగా ప్రేక్షకులను ఆకర్షించింది. అదే చిత్రాన్ని నేను తమిళంలో తీస్తున్నప్పుడు ఆయనకు మించి

**రచయితలకు మనవి**

కథలు పంపేవారుకూడా విడిగా తపాలా బిళ్లలు పంపటం, లేదా కథ పంపిన కొంత కాలానికి తపాలా బిళ్లలు పంపటం చేయవద్దని మనవి. కథల పరిశీలనకు ఆరు నుంచి పది వారాలు పట్టవచ్చును. కథ ప్రచురణామోదం పొందిన వెంటనే రచయితకు కార్డు ద్వారా తెలియజేస్తాము. నవలల విషయంలో ఏ విషయం తెలియటానికి నాలుగు మాసాలు పట్టవచ్చును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదని మరోసారి మనవిచేస్తూ — మాతో రచయితలంతా పై నిబంధనల విషయంలో సహకరించాలని కోరుతున్నాము. కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు పంపేవారు కూడా తిరుగు టపా కవరు పెట్టడం అవసరం.

సం॥

ఎవరు న్యాయం చేకూర్చగలరు! 'కైకొడుత్త దైవం' తమిళ చిత్రంలో 'సుందర తెలుగు' అనే బాషాభేదాలు తగదన్న అమరకవి భారతి సుప్రసిద్ధ గీతాన్ని ప్రవేశపెట్టిన గోపాలకృష్ణన్‌గారు ఇప్పుడిలా ఆరోపించడం సబబా? నా తదుపరి చిత్రం 'కాదోడిదాన్ పేశువేన్'కు ఎం. ఎ. ఖాజాను దర్శకునిగా నియమించాను. దీంతో నేను మన హిందువులకు విరోధినని ఎక్కడ ప్రచారం జరుగుతుందో! ఇకపోతే— నా వల్ల చాలా ఫిలిమ్ వేస్ట్ అయినట్లు ఆయన చెప్పారు. అందులో ఎంత నిజముందో ఆయనకు— ఆయన అంతరాత్మకే తెలుసు" అందట.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర

రామకృష్ణా సినీ స్టూడియోస్ పతాకంలో హరికృష్ణ నిర్మాతగా కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో "రౌడీ రాముడు — కొంటె కృష్ణుడు", కె. బాపయ్య దర్శకత్వంలో 9వ చిత్రం అనంతరం ఎన్. టి. ఆర్. నిర్మాణం, దర్శకత్వంలో "శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర" తెరకెక్కుతుంది.

